# Visit of External Affairs Minister to Israel (October 17-21, 2021)

October 16, 2021

---

# విదేశీ వ్యవహారాల మంత్రి ఇజ్రాయెల్ పర్యటన (అక్టోబర్ 17-21, 2021)

అక్టోబర్ 16, 2021

ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయ ప్రధాని, విదేశాంగ శాఖ మంత్రి గౌరవనీయ శ్రీ యైర్ లాపిడ్ ఆహ్వానం మేరకు 2021 అక్టోబర్ 17-21 తేదీల్లో విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ ఇజ్రాయెల్‌లో అధికారికంగా పర్యటించనున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రి హోదాలో ఇజ్రాయెల్‌లో ఆయన పర్యటించడం ఇదే ప్రథమం. ఇజ్రాయెల్ ప్రత్యామ్నాయ ప్రధాని, విదేశాంగ మంత్రితో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అదేవిధంగా అధ్యక్షుడు, ప్రధాన మంత్రి, నెసెట్ స్పీకర్‌తో కూడా భేటీ అవుతారు.

2017 జూలైలో ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ఇజ్రాయెల్ చారిత్రక పర్యటన సందర్భంగా భారత్, ఇజ్రాయెల్ తమ ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి మెరుగుపర్చుకున్నాయి. అప్పటినుంచి ప్రధానంగా మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి ఊతమివ్వడంతో పాటు నవకల్పనలు మరియు పరిశోధనలు సహా విజ్ఞాన-ఆధారిత భాగస్వామ్యాన్ని విస్తృతం చేసుకునే దిశగా ఇరు దేశాల సంబంధాలు ముందుకు సాగుతున్నాయి.

ఇజ్రాయెల్‌లో భారత సంతతికి చెందిన యూదులు, ఇండాలజిస్టులు, ప్రస్తుతం ఇజ్రాయెల్ విశ్వవిద్యాలయాల్లో విద్యాభ్యాసం చేస్తున్న భారతీయ విద్యార్థులు, హై-టెక్ పరిశ్రమలు సహా వ్యాపార వర్గాలతో ఈఏఎం సమావేశమవుతారు.

ఆ ప్రాంతంలో, ముఖ్యంగా మొదటి ప్రపంచ యుద్ధం సందర్భంగా ప్రాణాలర్పించిన భారతీయ వీర జవాన్లకు కూడా ఈ పర్యటన సందర్భంగా నివాళులు అర్పిస్తారు.

**న్యూఢిల్లీ**

**అక్టోబర్ 16, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.